# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 292 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 4 జూలై 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 292 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :ONGLE THU 04 JULY 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## రాజధాని విధ్వంసంతో భవిష్యత్తును నాశనం చేశాడు

### జగన్‌పై చంద్రబాబు తీవ్ర విమర్శలు

- అమరావతి ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కష్టమంతా వృథా అయిందనే బాధ ఉందన్న ఏపీ సీఎం
- ఇన్వెస్టర్లకు ఆ భూతం, ఆ దుర్మార్గుడు ఇంకా ఉంటాడనే భయం ఉందని వ్యాఖ్య
- పజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభించాడని ఆగ్రహం
- 2004లో నేను కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్లో ఉండేదన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఎంతో అభివృద్ధి చెందాల్సిన రాజధాని అమరావతిలో విధ్వంసం సృష్టించారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. రాజధాని అమరావతిపై ఆయన బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు.

వివరాలు 2లో..

## సమస్యలు తీరుస్తాను... కానీ కాస్త సమయం ఇవ్వండి

### కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని వెల్లడి

### ప్రతి హామీ నాకు గుర్తుందన్న పవన్ కల్యాణ్

### పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడి

### అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్న పవన్ కల్యాణ్



పెన్ పవర్ డెస్క్: ఎన్నో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తున్నారని... వాటిని తీరుస్తానని... కానీ కాస్త సమయం ఇవ్వండని జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. అన్ని హామీలను క్రమంగా నెరవేరుస్తామన్నారు. తాగునీరు, సాగు, విద్య, వైద్యం, ఉపాధి హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రోడ్ల సమస్యలనూ త్వరలో పరిష్కరిస్తామని... కానీ కాస్త సమయం కావాలన్నారు. కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని... ఎవరిని కదిలించాలో చెప్పండి...

వివరాలు 2లో..



## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

### జగన్‌పై ఉన్న కేసుల మీద తెలంగాణ హైకోర్టులో హరిరామజోగయ్య పిటిషన్

### జగన్ కేసులను రోజువారీగా విచారించాలని హైకోర్టు ఆదేశాలు

### తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా

పెన్ పవర్ డెస్క్: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్‌పై ఉన్న కేసుల గురించి దాఖలైన పిటిషన్ మీద తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. సీబీఐ కోర్టులో ఉన్న జగన్ కేసులను రోజువారీగా విచారించాలని

వివరాలు 2లో..




# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు.. కేటీఆర్ ఆగ్రహం

ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కౌశిక్ రెడ్డిపై కేసు అన్న కేటీఆర్

ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడేది లేదని వ్యాఖ్య

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధికి నిరసన తెలిపే హక్కు లేదా? అంటూ ధ్వజం

ప్రతిపక్షాల నోరు మూయించేందుకు ఈ కేసులన్న కేటీఆర్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయడం పట్ల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడేది లేదన్నారు. 'ప్రజా సమస్యలను జడ్పీ సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ, కలెక్టర్ స్పందించకపోవడంతో కౌశిక్ రెడ్డి నిరసన తెలిపే యత్నం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధికి నిరసన తెలిపే హక్కు లేదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. నిరసన తెలపడం ఆయన చేసిన నేరమా? అని కేటీఆర్ నిలదీశారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించడంలేదని కేటీఆర్ తెలిపారు. ప్రతిపక్షాల నోరు మూయించాలనే కుట్రతో ఇలా అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ఎమ్మెల్యేపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయటాన్ని తీవ్రంగా ఖండించిన కేటీఆర్.. దీన్ని దుర్మార్గపూరిత చర్యగా పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిపై కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'వైకుంఠపాళి ఆటలో పెద్ద పాము కేసీఆర్' అంటూ కాంగ్రెస్ ట్వీట్

అయ్యగారి అవినీతి అన్నింటికీ పాకిందంటూ కాంగ్రెస్ ఆరోపణ

కేసీఆర్ ను మించిన పాము తెలంగాణలోనే లేదని వ్యాఖ్య

ప్రజలు కోరలు పీకి మూలకు కూర్చోబెట్టారని ట్వీట్




తెలంగాణలో ఇందులో మాత్రమే ఉంది.. అందులో లేదని కాకుండా అన్నింటిలోకి కేసీఆర్ అవినీతి పాకిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. రాష్ట్రంలో పెద్ద పాము కేసీఆరేనని, ఆయనను మించిన పాము వేరొకటి లేదని ట్వీట్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ హ్యాండిల్ లో ఈమేరకు పోస్ట్ పెట్టింది. పెద్ద పాము కేసీఆరేనని గుర్తించారు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఆయన కోరలు పీకి మూలకు కూర్చోబెట్టారని ట్వీట్ లో పేర్కొంది. అలాంటి పెద్ద పామే పాముల గురించి, తేళ్ల గురించి మాట్లాడటం విచిత్రమని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన మాటలతో బీఆర్ఎస్ పార్టీ ఓ ట్వీట్ చేసింది. 'కేసీఆర్ ముందే చెప్పిండు' అంటూ ట్వీట్ చేసిన ఈ వీడియోలో 'పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాంరాం.. కరెంటు కాటగలుస్తది.. కైలాసం వైకుంఠపాళి ఆటలో మళ్లీ పెద్ద పాము మింగినట్లైతది. మళ్లా మొదటికొత్తది కథ' అంటూ కేసీఆర్ చెప్పిన మాటలు ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఈ వీడియోను పోస్ట్ చేయగా.. గంట వ్యవధిలోనే 20 వేల మంది వీక్షించారు. ఈ వీడియోపై స్పందించిన కాంగ్రెస్ వెంటనే కౌంటర్ ట్వీట్ చేసింది.

# లైవ్ రిపోర్టింగ్‌లో పాక్ మహిళా జర్నలిస్టుకు భయంకర అనుభవం..

ఎద్దుల ధరలపై వ్యాపారులతో మాట్లాడిన రిపోర్టర్

రిపోర్టింగ్ ఇస్తుండగా వెనక నుంచి దాడిచేసిన ఎద్దు

ఎగిరి అల్లంత దూరాన పడిన మహిళా జర్నలిస్ట్

వీడియోకు ఇప్పటికే మిలియన్‌కుపైగా వ్యూస్



ఎద్దుల జంట ధరపై స్థానిక వ్యాపారులతో మాట్లాడుతూ లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న పాకిస్థానీ మహిళా రిపోర్టర్‌కు ఊహించని అనుభవం ఎదురైంది. రిపోర్టింగ్ ఇస్తుండగా ఓ ఎద్దు ఆమెపై దాడిచేసింది. దీంతో ఆమె అమాంతం ఎగిరిపడింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. అయితే, ఇది సరిగ్గా ఎక్కడ జరిగిందన్న విషయం తెలియరాలేదు. వ్యాపారులు ఎద్దుల జంటలను రూ. 5 లక్షల కంటే తక్కువకు అమ్మేందుకు సిద్ధంగా లేరని ఆమె చెబుతుండగానే వెనక నుంచి వచ్చిన ఎద్దు కుమ్మి పడేసింది. ఆమె కేకలు వేస్తూ అంత దూరాన పడింది. చెల్లాచెదురుగా పడిన ఆమె మైక్రోఫోన్, మౌత్‌ను తీసుకొచ్చిన ఓ వ్యాపారి ఆమెకు అందించాడు. గాయపడిన ఆమె అతికష్టంగా లేచి నిలబడింది. ఈ వీడియోకు ఇప్పటికే మిలియన్‌కు పైగా వ్యూస్ వచ్చాయి. దీనిపై యూజర్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. లైవ్ రిపోర్టింగ్‌లో ఇదో అకస్మాత్తు పరిణామమని కొందరు కామెంట్ చేశారు. ఫీల్డ్ రిపోర్టింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మరికొందరు సలహా ఇచ్చారు.

# రాజధాని విధ్వంసంతో భవిష్యత్తును నాశనం చేశాడు

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమరావతి కోసం తాము పడిన కష్టం అంతా వృథా అయిందన్నారు. అయిదేళ్ల తర్వాత అమరావతిని చూసినప్పుడు తనకు ఎంతో బాధ కలుగుతోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇంత కష్టపడితే రాజధాని పట్ల దుర్మార్గంగా వ్యవహరించారనే బాధ తనకు కలుగుతోందన్నారు. ఇది తనకు చేసిన ద్రోహం కాదని... జాతి ద్రోహమే అన్నారు. ఇక, రాజధానిని అభివృద్ధి చేసి... మాది అమరావతి అని చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు.

**ఇన్వెస్టర్లకు ఆ భూతం, దుర్మార్గుడు ఉంటాడనే భయం ఉంది**

హైదరాబాద్‌ను పదేళ్లు కామన్ క్యాపిటల్‌గా చేశారని... ఇప్పుడు అది తెలంగాణకు మాత్రమే రాజధాని అన్నారు. ఈలోగా అమరావతిని అభివృద్ధి చేసుకుని వుండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తీరువల్ల పెట్టుబడిదారులకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మరలా సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. అలాగే, పెట్టుబడులు పెట్టేవారికి ఇప్పుడు భయం ఉందన్నారు. ఆ భూతం, దుర్మార్గుడు (జగన్‌ను ఉద్దేశించి) ఇక్కడే ఉంటాడు కదా... మేం రిస్క్ ఎందుకు చేయాలని వారు అనుకుంటారు కదా అన్నారు. అమరావతి బ్రాండ్ ఇమేజ్ పోయిందన్నారు. ఇప్పుడు ఎవరిని అడిగినా చేస్తాం.. చూస్తామని చెబుతున్నారని... ఇప్పుడు మనం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.

**ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి భావితరాల భవిష్యత్తును నాశనం చేశారు**

ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి... భావితరాల భవిష్యత్తును నాశనం చేశారని జగన్‌ను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రజలు ఏం చేశారని రాజధానిలో విధ్వంసం సృష్టించారని ప్రశ్నించారు. మనం ఎన్ని చేసినా ఆ దుష్టశక్తి నుంచి అమరావతిని ఈ అయిదేళ్లు కాపాడుకోలేకపోయామన్నారు. కానీ ఇప్పుడు మనం అభివృద్ధి చేసుకునే సమయం వచ్చిందని చెప్పారు. మన యువతకు... ఇక్కడ అవకాశాలు లేక బయటకు పోతే పర్లేదు.. కానీ అవకాశాలు ఉండి బయటకు ఎందుకు వెళ్లాలన్నారు. అసలు రాజధానిని ధ్వంసం చేసిన వ్యక్తికి ఇక్కడ ఉండే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. అసలు ఇలాంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడా? అని మండిపడ్డారు. రాజధాని పరిస్థితి ఐదేళ్ల క్రితం ఎక్కడ ఉందో ఇప్పుడూ అక్కడే ఉందన్నారు. ఇంకా చెప్పాలంటే డ్యామేజ్ చేశారని ఆరోపించారు.

**ప్రజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభం**

2019లో అధికారంలోకి వచ్చాక ప్రజావేదిక కూల్చివేత నుంచి విధ్వంసం ప్రారంభమైందని మండిపడ్డారు. ఆ తర్వాత మూడు రాజధానుల ప్రకటన, జీఎన్ రావు కమిటీ, కేబినెట్ సబ్ కమిటీ... ఇలా ఎన్ని విన్యాసాలు చేయాలో అన్ని విన్యాసాల ద్వారా విధ్వంసం చేశారని ఆరోపించారు. రాజధాని ప్రాంతంలో ఎన్నో వెసులుబాట్లు నిలిపివేశారన్నారు.

సింగపూర్ కన్సార్టియం వన్ అఫ్ ది బెస్ట్ అని... కానీ దానిపై ఆరోపణలు చేసి తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాజధానిని మారుస్తామని చెప్పిన వారు చరిత్రలో లేరన్నారు. కానీ ఇలాంటి తిక్కవారి వద్ద కూడా రాష్ట్రాన్ని, రాజధానిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తామన్నారు. అసలు ఏపీ, రాజధాని ఓ కేస్ స్టడీ అన్నారు.

హ్యాపీ నెస్ట్ రూ.720 కోట్ల ప్రాజెక్ట్ అని... దీని ద్వారా ఆరోజు రూ.57 కోట్లు లాభం వచ్చి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కాస్ట్ పెరగడంతో పాటు రూ.165 కోట్లు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి కానీ భవనాల నిర్మాణాల ఖర్చు పెరిగిందన్నారు. నాలెడ్జ్ ఎకానమీలోనే లక్షలాది ఉద్యోగాలు వచ్చాయని... అమరావతి అభివృద్ధి అయి ఉంటే ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కేవన్నారు.

తాను ముందుచూపుతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. ఈ నగరం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. కానీ ఏపీలో ఈ అయిదేళ్ల పాలన కారణంగా వెల్త్ క్రియేషన్ తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2019లో జడ్జిల క్వార్టర్లు, ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీల క్వార్టర్లు ఎలా ఉన్నాయో... ఇప్పుడు ఎలా ఉన్నాయో చూపించారు.

29 వేల మంది రైతులు రాజధాని కోసం 34 వేలకు పైగా ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. రైతులు ఇచ్చిన భూమికి తాము ప్రతి సంవత్సరం పరిహారం ఇచ్చామన్నారు. దేశంలో ఏ నగరానికి లేని సౌకర్యాలు అమరావతికి ఉన్నాయన్నారు. మనకు కృష్ణా, గోదావరి రివర్ ఫ్రంట్ ఉందని... ఇన్ని వేల కిలో మీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదన్నారు. రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుందన్నారు.

**తాను 2004లో కంటిన్యూ అయి ఉంటే...**

తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. 2004లో తానే కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధికి పదేళ్లు పట్టిందన్నారు. అమరావతికీ అదే వర్తిస్తుందన్నారు. తాను కంటిన్యూ అయి ఉంటే వేరేలా ఉండేదన్నారు. అయినప్పటికీ తాను పాజిటివ్‌గా ఆలోచిస్తానని... ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే ప్రారంభిస్తానన్నారు. వెనక్కి పోయే ప్రసక్తి లేదన్నారు. అభివృద్ధి కోసం ఎవరు సలహా ఇచ్చినా స్వీకరిస్తానన్నారు.

# సమస్యలు తీరుస్తాను... కానీ కాస్త సమయం ఇవ్వండి

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీకి వెళ్లి ఎవరితో మాట్లాడాలో చెప్పండి... తీసుకువచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

ఉద్యోగాలు లేవని... నీళ్లు రాలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతి హామీ తనకు గుర్తుకు ఉందన్నారు. ఉప్పాడ తీరం కోత సమస్యకు పరిష్కారం చూపిస్తూ టూరిజంను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అందమైన కోస్టల్ రోడ్డును నిర్మిస్తామని వెల్లడించారు. పిఠాపురంలో సెరీకల్చర్‌ను అభివృద్ధి చేస్తామని, గొల్లప్రోలులో ఉద్యానపంటల కోసం శీతల గిడ్డంగిలు నిర్మిస్తామన్నారు. ఏ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లినా కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందిస్తున్నట్లు చెప్పారు.

పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి తాను ప్రత్యేక సిబ్బందిని నియమించానన్నారు. వారు ఏ వినతులైనా స్వీకరిస్తారని తెలిపారు. ఉపాధి, వైద్యం, శాంతిభద్రతల సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభుడి సాక్షిగా చెబుతున్నాను... మీకు రుణపడి ఉంటానని ప్రజలను ఉద్దేశించి అన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా తనలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఈ అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు.


# మళ్లీ ఉచిత ఇసుక విధానం: చంద్రబాబు కీలక నిర్ణయం

ఈ నెల 8వ తేదీ నుంచి అమలు చేయాలని దాదాపు నిర్ణయం

ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలు తయారు చేస్తున్నట్లు మంత్రి వెల్లడి

ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయించినట్లు కొల్లు రవీంద్ర వెల్లడి





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి తేవాలని దాదాపు నిర్ణయించారు. ఐదేళ్ల క్రితం నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఉచిత ఇసుక పంపిణీ పథకాన్ని ఇప్పుడు తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకానికి సంబంధించి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి.. ఆ కమిటీ ఆధ్వర్యంలో లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించనున్నారు.

**ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు: కొల్లు రవీంద్ర**

ఇసుక విధానంతో ఐదేళ్ళుగా పేద ప్రజలను దోచుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇసుక నిల్వ కేంద్రాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుందని ఆరోపించారు. ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాలు పడినా ఇసుక పంపిణీకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీలో సాంకేతిక సమస్యలు రాకుండా చూసుకుంటామన్నారు

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

- మొదటి పేజీ తరువాయి

హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

జగన్ కేసులపై గతంలో హరిరామజోగయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసిందన్నారు. తదుపరి విచారణను హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

# టెట్, మెగా డీఎస్సీ పరీక్షలపై విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్!

మెగా డీఎస్సీకి సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి వినతులు

స్పందించి... విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్

పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయమివ్వాలని ప్రభుత్వం నిర్ణయం



టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సమయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థుల విజ్ఞప్తితో పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం ఇవ్వాలని ప్రభుత్వం అభిప్రాయపడింది. ఈ మేరకు టెట్ పరీక్షకు 90 రోజులు, డీఎస్సీకి 90 రోజుల సమయం ఇచ్చింది. సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి అత్యధిక వినతులు రావడంతో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. విద్యాశాఖ అధికారులతో సమీక్షించి నిర్ణయం ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొత్తం ప్రక్రియను 6 నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన వారికి కూడా మెగా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇవ్వనుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు షాక్.. జ్యుడీషియల్ కస్టడీ మరోసారి పొడిగింపు!

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. ఆమె కస్టడీని జులై 25 వరకు పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసిన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆమెను కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసు విచారణను రౌస్ అవెన్యూ కోర్టు జులై 25కు వాయిదా వేస్తూ, అప్పటి వరకు ఆమె కస్టడీని పొడిగించింది.

# ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యే ఇంటూరి ఉక్కుపాదం

**కందుకూరు పెన్ పవర్, జూలై 3**

కందుకూరు నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా నివారణ పై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉక్కుపాదం మోపుతున్నారు. పార్టీలకతీతంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఇంటూరి ఆదేశించినట్లు తెలిసింది. దీంతో పోలీస్ శాఖ గత రెండు మూడు రోజుల నుంచి ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎవరినైనా వదలమని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఇసుకను యదేచ్ఛగా తరలించడం వలన భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## ప్రభుత్వ కార్యాలయాలు వద్దు..

# అద్దె కార్యాలయాలు ముద్దు..

**లక్షల రూపాయల అద్దెలు ప్రైవేట్ భవనాలకు చెల్లింపు..ప్రభుత్వం మీద పెనుబారం..**

**సమస్యలపై జిల్లా నలుమూలలా నుండి వచ్చే ప్రజలకు జిల్లా కార్యాలయాల కోసం వెతుకులాట..**

**ప్రభుత్వ భవనాలకు కరెంటు బిల్లులు బకాయిలు లక్షల్లో పెండింగ్..**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3.**

ప్రకాశం జిల్లా ప్రభుత్వ కార్యాలయ సముదాయం అందుబాటులో ఉన్న అధికారులు అత్యుత్సాహం తమ స్వలభి కోసం ప్రైవేట్ కార్యాలయాలకు అద్దెలు చెల్లిస్తూ ప్రభుత్వానికి అద్దెలు చెల్లింపు రూపంలో భారం మోపుతున్నారు.2004 సంవత్సరం ఒంగోలు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఓల్డ్ రిమ్స్ భవనాన్ని అనేక ప్రభుత్వ కార్యాలయాలుగా ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండేది.ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత 2009వ సంవత్సరం అప్పటి ప్రభుత్వం ఓల్డ్ రిమ్స్ లో గల భవనాలను ప్రభుత్వ కార్యాలయాలుగా ఉపయోగించుకోవడానికి అదునుగా 600 కోట్లు రూపాయలు బడ్జెట్ ను విడుదల చేసింది.దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించమని ఆదేశించడం జరిగింది. 2014-19వ సంవత్సరం ఈ భవనాలను రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చి కొన్ని శాఖలో కార్యాలయాలు ఇందులో పని చేశాయి.ప్రకాశం జిల్లాలోని ప్రజలు వేలమంది తమ సమస్యల మీద ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి హాజరై తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీ రూపంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదులు ఇవ్వగా వాటిని స్పందన కార్యక్రమాల్లో పాల్గొనే జిల్లా అధికారులు వాటికి సంబంధించిన శాఖలకు పంపించేవారు. ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదు చేసిన శాఖకు సంబంధించిన కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక రోజులు తరబడి కార్యాలయాలను వెతుక్కోవలసిన పరిస్థితి వచ్చేది.గడిచిన ఐదు సంవత్సరాలలో ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారం చూపిన దాఖలాలు లేవు.అధికారులు తమకు అనుకూలంగా ఉండే చోట కొలు ప్రాంతాలలో వారి శాఖకు సంబంధించిన కార్యాలయాలు ఇష్టం వచ్చినట్టు జిల్లా ఉన్నతాధికారులకు సాకులు చూపించి కార్యాలయాలను పట్టణ పురవీధులలో కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ప్రధాన శాఖలైనా హౌసింగ్ గృహ నిర్మాణ శాఖ ఓల్డ్ రిమ్స్ నుంచి తరలించి బైపాస్‌లో ఏర్పాటు చేయడం

తరువాయి 4లో..









## భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా

# సిసిఆర్ కార్డులు ఇవ్వాలి

## -సంతకాలు సేకరణ

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 3**

భూ యజమాని సంతకం పని లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు అందించాలని కోరుతూ భట్టిప్రోలు మండలం పరిధిలో ఓలేరు, దాసరిపాలెం, గోరిగపూడి పెద్దపులివర్రు, భట్టిప్రోలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కౌలురైతులు,వ్యవసాయ కార్మికులతో మాట్లాడి సంతకాలు సేకరించారు. బుధవారం ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ సిసిఆర్ కార్డు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని,గ్రామసభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలన్నారు.కార్డు వచ్చిన ప్రతి ఒక్కరికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు.కొత్తగా వచ్చిన ప్రభుత్వం కౌలురైతులను ఆదుకోవాలంటే, ఇప్పుడున్న సిసిఆర్సి చట్టాన్ని రద్దుచేసి,2011 ఎల్ఇసి చట్టాన్ని తిరిగి అమలు చేసి,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న



40లక్షల కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ,రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మహోద్యమంలో కౌలు రైతులు అందరూ పాల్గొనాలని, కౌలురైతుల సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని, నూటికి 70శాతం భూమి ని కౌలు రైతులే సాగు చేస్తున్నారన్నారు. కౌలు వ్యవసాయం లాభదాయకంగా లేకపోయినా,దళిత, వెనుకబడిన తరగతుల వారు ఇతర కులాల్లోని

4

## పరువు పోతుందని

# కూల్చే యత్నం

**కాశి రెడ్డి కుంట ను కబ్జా చేసి మూడంతస్తుల భవన నిర్మాణం**

**భవన ప్రాంతాన్ని సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు**

**ఐనా రాత్రి వేళ లో జె సి బి తో భవనాన్ని పడగొట్టబోయిన**

**వై సి పి సానుభూతి పరుడు**

**కూల్చివేత ను అడ్డుకున్న అధికారులు**

**పెన్ పవర్ గిద్దలూరు జూలై 3**

పరువు పోతుందన్న ఆలోచన తో వై సి పి సానుభూతి పరుడు కాంట్రాక్టర్ తన అక్రమ కట్టడాన్ని కూల్చి వేసే ప్రయత్నం చేశారు. ఈ ఘటన గిద్దలూరు ప్రాంతంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్లితే గిద్దలూరు నగర పంచాయతీ లో ని కాశి రెడ్డి కుంట లో అక్రమంగా ఏ1 కాంట్రాక్టర్ మీనీగా శివ రంగా రెడ్డి గత వై కా పా ప్రభుత్వ హయాంలో కుంట ను కబ్జా చేసి మూడంతస్తుల భవనాన్ని నిర్మించారు. కుంట

తరువాయి 4లో..




## తూర్పు సత్రం స్థలాన్ని అంగుళం కూడా

# అన్యక్రాంతం కానివ్వం

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 3**

బాపట్ల పేదల అవసరాల కోసం శ్రీ పేరం గరుడచలం నాయుడు దానం చేసి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని అంగుళం కూడా అన్యక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలో ఉన్న శ్రీ పేరం గరుడాచలం నాయుడు భూములను అన్యకాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మంగళవారం దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ కలిసి వినత పత్రం అందజేశారు. ఇటీవల ఐఓసీకి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లీజుకి ఇచ్చిన స్థలాన్ని తక్షణమే రద్దు చేయాలని,పేదల కోసం అందజేసిన భూములను పేదల అవసరాల కోసం, కర్మకాండలు పెట్టుకోవడం కోసం

తరువాయి 4లో..



## నగరంలోని నీటి పైపు లైన్ల

# లీకులను కట్టడి చేయాలి..

**ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు..**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3.**

ఒంగోలు అంజయ్యరోడ్డు దుర్గా నర్సింగ్ ఎదురుగా మంచినీరు పైపులైను దెబ్బతిని చాలా నీరు వృధా పోతుందని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారేళ్ళ సుబ్బారావు తెలిపారు.మున్సిపల్ సిబ్బందికి స్థానికులు చాలా సార్లు మొరపెట్టుకున్న పైపులైను లికులను కట్టడి చేయలేదని అన్నారు.అసలే నగరంలో మూడు రోజులకు ఒకసారి మంచి నీరు ఇస్తున్నారని,ఒంగోలు నగరంలో పాత పైప్ లైన్ వల్ల చాలా చోట్ల లీకులు ఏర్పడి నీరు వృధాగా పోతుందని తెలిపారు.ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత,మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలగజేసుకొని

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

# ప్రభుత్వ కార్యాలయాలు వద్దు.. అద్దె కార్యాలయాలు ముద్దు..

జరిగింది. గనులు మైనింగ్ శాఖలో సంబంధించిన కార్యాలయాలను మంగమూరు రోడ్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఫుడ్ కార్పొరేషన్, తూనికలు కొలతల శాఖ,పట్టణ ప్రణాళిక అభివృద్ధి





















శాఖ,రిజిస్టర్ అండ్ స్టాంప్స్ శాఖ, లేబర్ అండ్ కార్మిక శాఖ,స్మాల్ ఇండస్ట్రీ చిన్న పరిశ్రమల శాఖ, ఆదాయ పనుల శాఖ, మరికొన్ని శాఖలు ఇలా ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు నగర పురవీధుల్లో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు కార్యాలయాలను అద్దెలు చెల్లిస్తూ ప్రభుత్వం మీద భారీ మొత్తంలో భారం మోపుతున్నారని సమాచారం. ప్రభుత్వ మరియు ప్రైవేటు భవనాలలో కరెంట్ బిల్లులా బకాయిలు లక్షల్లో పెండింగ్ ఉందని ఇది కూడా ప్రభుత్వానికి నష్టం తీసుకొస్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.దీనిపై గత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు ఇదివరకు అందుబాటులో ఉండే ఓల్డ్ రిమ్స్ ప్రభుత్వ భవనాలను ఆధునీకరణ చేసి ప్రభుత్వ శాఖల కార్యాలయాలుగా వినియోగించుకోవడానికి ప్రణాళికలు రూపొందించిన దాఖలాలు లేవు.దూర ప్రాంతం నుంచి వచ్చి ప్రజలు ఏ కార్యాలయం ఎక్కడ ఉంటుందో తెలియక నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు.దీనిపై నూతన ప్రభుత్వం మరియు జిల్లా మంత్రివర్యులు దీనిపై దృష్టి సాధించి వాడకుండా నిరుపయోగంగా వదిలేసిన పాత రిమ్స్ లోని భవనాలను ఆధునీకరణ చేసి ప్రభుత్వ కార్యాలయాలుగా వాడుకులోకి తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఇలా చేయటం వల్ల ప్రభుత్వం చెల్లిస్తున్న అద్దెల భారం తగ్గి ప్రభుత్వానికి లాభం చేకూరడంతో పాటు జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు అందుబాటులో ఉండే అవకాశం కల్పించవచ్చు.దీనిపై జిల్లా మంత్రి, జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిరుపయోగంగా ఉన్న ఓల్డ్ రిమ్స్ లో గల భువన సముదాయాలను ఆధునీకరణ చేసి వాడుకలోకి తెచ్చి సమస్యల మీద వచ్చిన ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పరువు పోతుందని కూల్చే యత్నం



ప్రాంతంలో నిర్మించిన ఆ భవనానికి మున్సిపల్ శాఖ అనుమతులు లేకుండా భవనం నిర్మించడం తో పట్టణానికి చెందిన పలువురు ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేశారు. అప్పట్లో మున్సిపల్ అధికారులు విచారణ చేసి కాశి రెడ్డి కుంట మున్సిపాలిటీ కి చెందిన భూమి గా తేల్చారు. శివ రంగారెడ్డి నిర్మించిన మూడంతస్తుల భవనానికి సరైన పత్రాలు లేని కారణంగా మున్సిపల్ అధికారులు శివ రంగా రెడ్డి కి నోటీసులు జారీ చేశారు. అంతే కాకుండా మూడంతస్తుల భవనం నిర్మించేందుకు శివ రంగా రెడ్డి మున్సిపల్ అధికారుల నుండి ఎటువంటి ప్లాను అప్రూవల్ పెర్మిషన్ తీసుకోలేదు.దీంతో ఆ భవనానికి ఎటువంటి పత్రాలు లేని కారణంగా ఆ భవనానికి ఇంటి పన్ను కుళాయి పన్ను రద్దు చేశారు. ఇటీవల రెవెన్యూ అధికారుల సమక్షంలో మున్సిపల్ అధికారులు ఆ భవనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఇది ఇలా ఉండగా విషయం తెలుసుకున్న భూ కబ్జా దారుడు శివ రంగా రెడ్డి సీజ్ చేసిన మూడంతస్తుల భవనాన్ని జె సి బి ని వినియోగించి పగులగొట్టే యత్నం చేశారు. కొంత భాగం ద్వ%ళి%సం చేయగా సమాచారం తెలుసుకున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకొని భవనాన్ని కూల్చే యత్నాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు శివ రంగా రెడ్డి పై గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు శివ రంగా రెడ్డి తో పాటు మరో ఇద్దరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గత రెండేళ్లుగా బండారు జనార్దన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల కు పలు మార్లు ఫిర్యాదు చేశారు. దీని పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి శివ రంగా రెడ్డి నివాసం ఉంటున్న స్థలం ప్రభుత్వ భూమి గా అందులో చేపట్టిన నిర్మాణాల కు ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు.

### భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా

# సిసిఆర్ కార్డులు ఇవ్వాలి



భూమిలేని పేదలు కౌలుకు సిద్ధమవుతున్నారన్నారు.రైతాంగం అనేక పోరాటాలు చేసి 2011లో ఎల్ఈసి చట్టాన్ని సాధించుకుందని,కానీ 2019లో వచ్చిన వైఎస్.ఆర్.సిపి ప్రభుత్వం పాత కౌలు చట్టాలను రద్దుచేసి,కార్డుకు యజమాని సంతకం తప్పనిసరి చేసి,కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. దీనితో భూ యజమానులు సంతకం పెట్టటానికి ముందుకు రావడం లేదన్నారు.అందువలన కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, రైతుసంతకం రద్దుచేయాలనిఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు సిహెచ్.మణిలాల్, కె.రమేష్,మురుగుడు సత్యనారాయణ,పి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తూర్పు సత్రం స్థలాన్ని అంగుళం కూడా

# అన్యాక్రాంతం కానివ్వం

వినియోగించాలే తప్ప ఎటువంటి లీజులకు ఇవ్వకుండా చూడాలన్నారు.తూర్పు సత్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, శాసనసభ్యుడిగా తన వంతు కృషి అందిస్తానని చెప్పారు. తూర్పు సత్రం స్థలాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా పరిష్కారం చూపుతానని, తూర్పు సత్రం అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి కూడా నిధులు మంజూరు చేయాలని కమీషనర్ సత్యనారాయణ ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కోరారు.

# నగరంలోని నీటి పైపు లైన్ల లీకులను కట్టడి చేయాలి..

నగరంలోని అన్ని లీకులు ఉన్న పైపులు బాగు చేసి నీటిని వృధా కాకుండా చేయవలసిందిగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ తరపున కోరుతున్నామనీ మారెళ్ళ సుబ్బారావు తెలియచేశారు.



# మృతదేహాన్ని గుర్తిస్తే సమాచారం ఇవ్వగలరు

### రాచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం

**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**



రాచర్ల ఫారం సమీపంలో గుర్తుతెలియని యువకుడు బుధవారం సాయంత్రం సమయంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అతిగా మద్యం సేవించి వచ్చిన యువకుడు పిట్స్ వచ్చి మృతి చెందాడని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. సమాచారాన్ని అందుకున్న రాచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియలేదని ఎవరైనా మృతుడిని గుర్తిస్తే 9121102191 నంబర్ కు ఫోన్ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

# ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు...



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3**

ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షురాలు మరియు కలెక్టర్ గా భాద్యతలు తీసుకున్న తమీమ్ అన్సారీయా ఐఏఎస్ ను రెడ్ క్రాస్ ఛైర్మన్ ప్రకాష్ బాబు మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆమె కార్యాలయంలో బుధవారం నాడు కలిశారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న వివిధ ప్రాజెక్టుల వివరాలు తెలియచేశారు.త్వరలో నిర్వహించే మేనేజింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షులైన కలెక్టర్ ను ఆహ్వానించడం జరిగిందని ఛైర్మన్ రవి ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ రాఘవ, మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రసన్న రాజు, మారెళ్ల సుబ్బారావు, శివమ్ ఫౌండేషన్ శ్రీహరి, కోటేశ్వరమ్మ ,అడ్మిన్ సుధాకరరావు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందబాబు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 3**

మండల కేంద్రమైన భట్టిప్రోలులో మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం పలు శాఖల అధికారులతో వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.మండలంలోని ఓలేరు,పల్లి కోన గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పలు సమస్యలను ఆనందబాబుకు వివరించారు.ఈ సమస్యలను తహసీ ల్దారు మునిలక్ష్మి సమక్షంలో వాటిపై సవివరంగా సమీక్ష నిర్వహించి, పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన అధికారులకు ఎమ్మెల్యే ఆనందబాబు సూచించారు.ఈ సమావేశంలోఎంపీడీవో జేబివి మల్లికార్జునరావు. ఈవో పి ఆర్ డి ఊహారాణి,మైనింగ్ అధికారులు,పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని అద్దేపల్లి వెళ్లారు. గ్రామానికి చెందిన గార్యాల అచ్చయ్య కుమారుడు కోటయ్య ఇటీవల కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మరణించిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలను దర్శించుకున్న దారపనేని కొండబాబు



**పెన్ పవర్ పామూరు జూలై 3**

ప్రముఖ పుణ్యక్షేత్రం తూర్పుగోదావరి జిల్లా ద్వారకా తిరుమల శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న మొక్కు తీర్చుకున్న దారపనేని కొండబాబు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ గెలిచిన సందర్భంగా బుధవారం మండల లోని తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు మొక్కు తీర్చుకున్నరు . ఈ సందర్భంగా ద్వారకా తిరుమల శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తలనీలాలు సమర్పించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దారపనేని హరిబాబు, గడ్డం శేషాద్రి పాల్గొన్నారు.

## అతిసార పట్ల పిల్లలను అప్రమత్తంగా ఉంచాలి

**పొదిలి ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర**



**పొదిలి, పెన్ పవర్ జులై 3**

అతిసార వ్యాధి పట్ల పిల్లలను జాగ్రత్తగా ఉంచాలని పొదిలి ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర కోరారు బుధవారం నాడు పట్టణంలోని ఒకటవ సచివాలయ పరిధిలోగల శివాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అతిసార వ్యాధి పట్ల పిల్లల తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు అతిసార వ్యాధి సోకకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి, పాటించాల్సిన జాగ్రత్తల గురించి కూడా ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే మెరీనా, ఎం ఎల్ హెచ్ పి సుప్రజా, ఏఎన్ఎం కె విజయ, ఎస్ రాణి, అంగన్వాడీ కార్యకర్త ఆర్ నాగమణి, ఆశా వర్కర్లు పి సుజాత, నాగమణి, ఎస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడ్లూరులో ఎమ్మెల్యే ఇంటూరి జన్మదిన వేడుకలు

**మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 03**

కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన గుడ్లూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన పుట్టిన రోజు వేడుకలు నేడు అనగా గురువారం నిర్వహించడం జరుగునని మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు టీడీపీ కార్యాలయంలో కేక్ కటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం పలు సేవా కార్యక్రమాలు కూడా ఉంటాయని నాగరాజు అన్నారు. కావున మండలంలో ఉన్న అన్నీ గ్రామాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు ఐఎన్ఆర్ అభిమానులు అధికసంఖ్యలో ఎమ్మెల్యే జన్మదిన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు




**పొదిలి, పెన్ పవర్ జులై 3**

ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా ను బుధవారం నాడు ఎం ఆర్ పి ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఒంగోలు పట్టణంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ తమిళం కలుసుకున్న ఎం ఆర్ పి ఎస్ నాయకులు వివిధ సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎం.ఆర్.పి.ఎస్ తన వంతు కృషి చేస్తుందన్నారు అందుకు అధికారుల సహకారం కావాలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు ఆరోగ్యశ్రీ పథకం తో పాటు వివిధ వర్గాల కు పెన్షన్ల పెంపుదల లో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కీలక పాత్ర పోషించారని వారు చెప్పారు ఈ సందర్భంగా కలెక్టర్ తమీం అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సంఘాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియాను కలసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు టి ఆనంద మాదిగ, ఎన్ రాజు మాదిగ, గురిజాల బాబురావు మాదిగ, ప్రకాష్ మాదిగ, ఆర్ కోటయ్య, కాంతారావు తదితరులున్నారు.

## నేడు వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3.**




వంగవీటి మోహన్ రంగ 77 వ జయంతి సందర్భంగా ఒంగోలు లోని రిమ్స్ వైద్యశాల ఆవరణంలో ఉన్న బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రాపూరి బుజ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొంటారని తెలియజేశారు. గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని వంగవీటి రంగా అభిమానులు,మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

# పుట్టుకతో వచ్చేలోపాలపై వైద్యధికారులకు శిక్షణ..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3**






జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ భగీరధి యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి ఆధ్వర్యములో ఒంగోలు జి.జి.హెచ్ మెడికల్ కాలేజీ కాంఫరెన్స్ హాలులో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రెండవ బ్యాచ్ లో సెకండ్ మెడికల్ ఆఫీసర్లకు మరియు స్టాఫ్ నర్స్ లకు రాష్ట్రీయ బాలలా ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చు లోపాలపై మూడు రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించుట తల నుంచి పాదం వరకు చేసే పరీక్ష విధానము అప్పుడే పుట్టిన నవజాత శిశువు వయసు నుండి అంగన్వాడి మరియు కాలేజీ విద్యార్థుల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి పుట్టుకతో వచ్చే లోపాలను పోషకాహార పెరుగుదల లోపాలు, జన్యుపరమైన లోపాలు, వైకల్యాలు, బరువు తక్కువ గల పిల్లలు ,నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మెల్ల కన్ను,గ్రహణ మొర్రి,వంకర పాదాలు,కంటి శుక్లాలు,వినికిడి లోకం,గుండె సంబంధిత వ్యాధులు వివిధ రకాల అంటు వ్యాధులను గుర్తించి సత్వర చికిత్స అందించుట ముఖ్య లక్షణంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయలేని వారికి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని త్వరిత చికిత్స కేంద్రానికి లేదా ఓపి కేంద్రానికి రెఫర్ చేయాలని తెలిపారు. త్వరత చికిత్స కేంద్రంలో స్క్రీనింగ్ నిర్వహించి తగువిధంగా చికిత్సలు ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ మొదలగు సర్వీసులను అందిస్తున్నామన్నారు.తదుపరి శస్త్ర చికిత్సల అవసరమైన పిల్లలకి ఉచితంగా ఆపరేషన్లు చేయించబడుతుందన్నారు.అందులో వినికిడి లోపం,మెల్లకన్ను,కంటి రెటీనా పెదవి, నోరు, గుండె పనితీరు లో లోపం వంటి పిల్లలకు దాదాపు 8 నుంచి 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స అందించబడుతుంది. అలాగే వినికిడి లోపం గల పిల్లలకి వినికిడి పరికరాలు ఉచితంగా అందిస్తామని తెలిపారు.డి ఈ ఐసి నందు పై వ్యాధులకు ప్రత్యేకమైన తెరపిస్టులు చికిత్సలు మరియు రిహాబిలిటేషన్ అందిస్తారని అన్నారు.అలాగే ప్రతి ఫెసిలిటీలో అడాలసెంట్ బాల, బాలికల కోసం ప్రత్యేక స్నేహపూరిత క్లినిక్ ను నిర్వహించాలని, మరియు బడి బయటఉన్న కౌమార బాలికలకు అనీమియా వ్యాధి హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఇంటి వద్దనే నీలం రంగు ఐరన్ టాబ్లెట్లు నెలకు సరిపడా ఇవ్వాలని,నెలకు ఒక్కసారైనా విద్యాధికారి తన పరిధిలోని విద్యాలయాల్లో మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించాలని, అలాగే అన్ని అంగన్వాడి మరియు ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలందరికీ మెడికల్ స్క్రీనిం గ్ నిర్వహించాలని అన్నారు.సమగ్ర నవజాత శిశువులను స్క్రీనింగ్ చేసే విధానంపై వైద్య సిబ్బందికి మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రములో డాక్టర్ శ్రీచందు ఈ కార్యక్రమానికి శిక్షణ నిపుణుడు,చిన్న పిల్లల వైద్య నిపుణుడు,ఆర్.బి.ఎస్.కె. సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నీ నిషేధించాలి

**ఈ ఒ ఆర్ డి కోనంకి శ్రీనివాసులు**

**పెన్ పవర్ పామూరు జూలై 3**




పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధించాలని దీనిపై స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ ను నిషేదించాలి గుడ్డ సంచులు వాడదాం అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఈఓఆర్డి కోనంకి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి లు మాట్లాడుతూ రీసైక్లింగ్ చేసే పద్ధతి లేకపోవడంతో 100 మైక్రోన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులన్నిటి పైన కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్ స్టిక్స్ ఉన్న ఇయర్ బర్డ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ జండాలు, ప్లాస్టిక్ పుల్ల, కవర్లు తదితర 16 రకాల వివిధ వస్తువుల్ని నిబంధనలని ఉల్లంఘించి ఈ వస్తువులు ఎవరు తయారు చేసినా వినియోగించిన ఐదేళ్ల జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు. డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ కాలుష్యం అనుబాంబు కన్నా ప్రమాదమని మనం వాడి పడేసిన ఒక ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలవడానికి సుమారు 450 సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా జూట్, పేపరు ,జనపనార, కర్ర, స్టీల్ బ్యాగులను గుడ్డ సంచులను ప్రతి ఒక్కరు షాపింగ్ వెళ్లేటప్పుడు ఇంటి నుండే తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని ప్రతి నిమిషానికి ఒక లారీ ప్లాస్టిక్ తో నిండుతుంది. కావున ప్లాస్టిక్ తో పర్యావరణానికి ముప్పు పెరుగుతుందని రోజు రోజుకు కొండలా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించకపోతే ముందు తరాల వారికి ప్లాస్టిక్ వ్యర్థాల వల్లనే పెనుముప్పు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కాన్సర్ కు కారణం కేవలం ప్లాస్టిక్ మాత్రమేనని కొన్ని పరిశోధనల్లో తేలిందన్నారు. కావున ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను పూర్తిస్థాయిలో నిషేధిద్దామని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుదామని అన్నారు . కవర్లు తిని మూగజీవాలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఒక ఆవు కడుపులో 10 కేజీల ప్లాస్టిక్ ఉన్నట్లు ఇటీవల శాస్త్రవేత్తలు తెలిసి చెప్పారని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధించాలని ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉత్తర రావు, పి ఈ టి ఉపాధ్యాయురాలు మస్తానీ, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి, మండ్ల. మల్లికార్జున, నాగి. రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి ఆఫీసర్‌కు ఘనసన్మానం



**కావలి పెన్ పవర్ జులై 3:**

కావలి వెంగళరావు నగర్ లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు మరియు ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్ అయిన తిప్పిరెడ్డి కొండారెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, మహారాష్ట్ర లోని నాగ్ పూర్ లో రెండు నెలలు కఠోర శిక్షణను పూర్తి చేసుకొని, జూన్ లో వాకాడు మండలం లోని విద్యానగర్ ఎన్. బి. కె. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగిన ఎన్ సి సి నాలుగ వ వార్షిక శిక్షణా శిబిరం లో 10(ఏ) నావల్ యూనిట్,నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే చేతుల మీదుగా థర్డ్ ఆఫీసర్ ర్యాంక్ ని పొందటం పాఠశాల తరపున చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన పద్దెనిమిదవ వార్డు టిడిపి ఇన్చార్జి శానం హరి మాట్లాడుతూ, పాఠశాలలో ఎన్. సి. సి. ఉండటం విద్యార్థులకు చాలా ఉపయోగం అని,తన ద్వారా ఏదైనా అవసరం ఐతే సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నాను అని భరోసా ఇచ్చారు. ఎన్ సి సి ఆఫీసర్ మాట్లాడుతూ, ఈ సన్మానం తన బాధ్యతను పెంచిందని, కాడేట్స్ నీ మంచి క్రమశిక్షణ తో తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా తయారు చేసే ప్రయత్నం చేస్తాను అని అన్నారు.ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎన్ సి సి ఆఫీసర్ సేవల్ని శ్లాఘించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శార్వాణి, అంజాద్ అలీ, ఐ.శ్రీనివాసులు,సుమన, సుబ్బయ్య, ఏసురత్నం ,ఫణి,పొట్టిశ్రీరాములు పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ మస్తాన్,రమాదేవి,అరుణ,హేమలత, షఫియ,మృదుల,అనూరాధ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ పేరు పై ఒక చెట్టు నాటండి

**బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య**





**పెన్ పవర్ పామూరు జూలై 3**

ప్రతి భారత పౌరుడు అమ్మ కోసం ఒక చెట్టు నాటాలని కొండిశెట్టి రమణయ్య అన్నారు. పట్టణంలోని కొండిశెట్టి వారి వీధిలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుపై ఒక చెట్టుని నాటడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దుఃఖాన్ని భరించి కూడా తల్లి తన బిడ్డను పోషిస్తుందని, ప్రతి తల్లి తన బిడ్డపై ప్రేమను చూపిస్తుందని, జన్మనిచ్చిన తల్లి ప్రేమ రుణం లాంటిదని కొండిశెట్టి రమణయ్య అన్నారు. దీన్ని ఎవరూ తీర్చుకోలేరని, అమ్మకి మనం ఏమీ ఇవ్వలేం అని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'అమ్మ పేరుపై ఒక చెట్టు'. వారి తల్లితో కలిసి లేదా ఆమె పేరు మీద ఒక చెట్టు నాటాలనేది ప్రధాని మోదీ గారి సంకల్పం అని, తల్లి జ్ఞాపకార్థం లేదా ఆమె గౌరవార్థం మొక్కలు నాటాలని ప్రధాని మోదీ చూసించారని స్వరూపారాణి అన్నారు. భూమి కూడా మనల్ని తల్లిలా చూసుకుంటుంది. భూమాత మనందరి జీవితాలకు ఆధారం. కాబట్టి మాతృభూమిని కూడా చూసుకోవడం మన కర్తవ్యం. తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం మన తల్లిని గౌరవించడమే కాకుండా భూమిని కాపాడుతుందని కొండిశెట్టి రమణయ్య అన్నారుఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జాజం చిన్న సుబ్బయ్య,ఉమ్మడి శెట్టి శ్రీను, దేవిశెట్టి పవన్ కుమార్,ద్రోణాదుల వెంకట చరణ్,చల్లగండ్ల గోకుల్,బి రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో దారుణ హత్యను చేధించిన పోలీసులు

**తనకు పొలం రాసి ఇవ్వలేదని**

**తన భర్తను హత్య చేయించిన భార్య**

**చిన్న రంగారెడ్డిని హత్య చేసింది భార్య, స్నేహితుడే: డీఎస్పీబాలసుందర్రావు.**




**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

రాచర్ల మండలం రామాపురం గ్రామంలో అన్నపురెడ్డి ఎల్లమందయ్య గారి చిన్న రంగారెడ్డిని హత్య చేసింది అతని భార్య రాజేశ్వరి ' స్నేహితుడు ఇల్లూరి యోసేబ్ అని మార్కాపురం డిఎస్పి ఎం బాలసుందర్రావు రాచర్ల పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఆస్తి గొడవలు' భార్య భర్తల మధ్య గొడవలు ఈ హత్యకు కారణమని తెలిపారు' చిన్న రంగారెడ్డి మూడో భార్య రాజేశ్వరి, రంగారెడ్డి స్నేహితుడైన యోసేబ్ తో కలిసి పథకం రచించి హత్య చేయించిందని ఆయన తెలిపారు కేవలం తనకు పొలం రాసి ఇవ్వలేదని తన భర్తను అతని స్నేహితుని తోటే చంపించిందని అన్నారు ఈ హత్యపై విచారణ చేపట్టిన గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర సోమయ్య రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్ రాచర్ల ఎస్ఐ పి సుబ్రహ్మణ్యం హెడ్ కానిస్టేబుళ్లు కేశవరెడ్డి సురేష్ లు ఎంతో చాకచక్యంగా విచారణ జరిపి ముద్దాయిలను అరెస్టు చేశారని ఆయన తెలిపారు కేసును చేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన సీఐలను ఎస్ఐని సిబ్బందిని డిఎస్పి బాలసుందర్రావు అభినందించారు

## ఏపీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రె, వెంకటేశ్వర్లను సత్కరించిన జర్నలిస్టుల క్లబ్ టీం






**కావలి పెన్ పవర్ జులై 3**

కావలి పట్టణంలో స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయం మెంబర్ అయిన గర్రె. వెంకటేశ్వర్లను నూతన ఏపీ జేయు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బుధవారం కావలి జర్నలిస్ట్ క్లబ్ టీం సభ్యులైన సీనియర్ జర్నలిస్టులు సిద్ధి జై ప్రతాప్, ఓలేటి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు మరియు జర్నలిస్ట్ క్లబ్ సభ్యులుశాలువా సలుతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కావలి డివిజన్ పరిధిలో ఉన్న జర్నలిస్టులకు వారి సమస్యలపై నాకు అవకాశం ఉన్నంతవరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అలాగే ప్రతి ఒక్క జర్నలిస్టుకి తోడ్పడుటుగా ఉంటానని తెలిపారు.

# పచ్చని పల్లెల్లలో వివాదాలు సృష్టించాలని చూస్తే సహించేది లేదు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 3:**

బాపట్ల:పచ్చని పల్లెల్లలో వివాదాలు సృష్టించాలని చూస్తే సహించేది లేదని,ఎన్నికల సమయాలలోనే పార్టీల నాయకులు రాజకీయం చేయాలని ఎన్నికల అయిపోయిన అనంతరం అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి స్నేహ బంధంగా ఉండాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల మండలం పోతురాజు కొత్తపాలెం టిడిపి నాయకులు మొక్కులు తీర్చుకునే క్రమంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులు చేయడంతో టిడిపి నాయకులకు తీవ్ర గాయాలు అయ్యాయి.బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులైన క్షతగాత్రులను బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాప నాయకులు,కార్యకర్తలు అల్లర్లు సృష్టించాలని చూసిన వివాదాలు అయ్యేవిధంగా రెచ్చకొట్టిన అటువంటి వారిపై పోలీసులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ ఏటువంటి వివాదాలలో పాల్గొకుండా స్నేహభావంతో ప్రతి ఒక్కరు మెలిగి ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు.అలా కాదని టిడిపి నాయకులు పై దాడులు చేసిన,టిడిపి వాళ్ళను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన సహించేది లేదన్నారు. బాధితులను పరామర్శించిన అనంతరం జరిగిన వివాదంపై పూర్తిస్థాయి సమాచారం అందించాలని పోలీసులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు.

## మహా పాదయాత్రకు సంఘీ భావం





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 3:**

ఆపదలో ఉన్నఆంధ్ర రాష్ట్రాన్ని రక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొల్లూరు గ్రామం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్ కొల్లూరు నుంచి తిరుపతికి విజయోత్సవ మహా పాదయాత్ర చేపట్టిన సందర్భంగా బుధవారం పాదయాత్ర కమ్మ జనసేవ సమితి కళ్యాణమండపం చేరుకున్నది. తెలుగుదేశం నాయకులు మహిళలు పాదయాత్ర వద్దకు చేరుకొని శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ మధుసూదన్ ప్రసాద్ ను సత్కరించారు. బాపట్ల నుండి అల్లూరి సురేష్ వర్మ, నర్రావుల గోపి, వెంకట్రావు పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముప్పు లనేని శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఇ. హరిబాబు, మానం భద్రయ్య, కొల్ల శ్రీనివాసరావు పల్లం సరోజిని, మద్దాల ఏడుకొండలు, కూనపు రెడ్డి శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాస రావు, భోగి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వాతంత్ర సమరయోధులు మన్నే శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుక..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3.**

స్వాతంత్ర్య సమరయోధులు మరియు మాన్యశ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జులై 4 వ తేదీన గురువారం ఒంగోలులోని గిరిజన భవనంలో ఉదయము 10.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు జిల్లా గిరిజన నాయకులందరూ ఈ కార్యక్రమమునకు హాజరై విజయవంతం చేయవలసినదిగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి కోరారు.

## బదిరుల పాఠశాలను సందర్శించిన మంత్రి బాల వీరాంజనేయ స్వామి..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక భాగ్యనగర్ లో బదిరుల పాఠశాలను బుధవారం నాడు మంత్రి బాల వీరంజనయ స్వామి సందర్శించి పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి స్వామి అన్నారు. మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సారి, జిల్లా అధికారులు ఉన్నారు.

## జరిగిన బస్సు ప్రమాదానికి కారకులైన ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

### మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ డిమాండ్




**కావలి పెన్ పవర్ జులై 3**

కావలిపట్టణంలో మంగళవారం జరిగిన ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు ప్రమాదం ఆర్ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని బుధవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు భరత్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. అనంతరం భరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఫిట్నెస్ లేని బస్సులను ఏర్పాటు చేసి స్కూలు విద్యార్థులు ప్రాణాలతో చెలగాటమాడి వారి తల్లిదండ్రులను కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేశారనివారు తెలిపారు. స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ అర్హతలు లేని బస్సులతో రవాణా చేస్తూ అభం శుభం తెలియని చిన్నారుల జీవితాలతో చెలగాటులాడం చెలగాటమాడడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. నిన్నటి ప్రమాదాన్ని తలుచు బస్సులో 27 మంది పిల్లలకు గాయాలు కాగా ఒక క్లీనరు అక్కడికక్కడే మృతి చెందారు అదే చిన్నారులకి జరగరాని ప్రమాదం జరిగి ఉంటే ఆ తల్లిదండ్రులు ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత శోభకు గురవుతారో ఆలోచించాలన్నారు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించిన గొప్ప వ్యక్తి మన కావలి శాసనసభ్యులు అని తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఫిట్నెస్ లేని బస్సులు పిల్లల్ని రవాణా చేయడం మరియు ఉన్నత అధికారులు ఎవరైతే ఆ ప్రమాదానికి కారణమైన వారిపై కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తక్షణమే చర్యలు తీసుకోవాలని తను డిమాండ్ చేశారు. అంతేకాకుండా వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లేఔట్స్ వేసి ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటే నేను స్వాగతం స్వాగతిస్తానని చెప్పడం మంచిదేనని, కానీ ముందు నీ వద్ద నుంచే ప్రక్షాళన మొదలు పెట్టాలని దానికి నువ్వు సహకరించాలని వారు కోరారు. నీ ఇంటి ముందు ఉన్న స్థలం ప్రభుత్వ స్థలం ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేస్తే దానిని అంబేద్కర్ భవనం కట్టించేందుకు దళితుల నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నీవు ఆ స్థలాన్ని ఖాళీ చేయకపోయినా దాన్ని ఎలా ప్రభుత్వం తీసుకోవాలో కూడా తెలుసునన్నారు. అక్రమ లేఔట్లపై చట్టం తన పని చేసుకో పోతుంటుందని ఇలాంటి అక్రమాలను ప్రస్తుతం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి ప్రోత్సహించరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టిబోయిన బ్రహ్మానందం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఏ. కమల ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ ఎస్సీ మూర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు టౌన్ ఉపాధ్యక్షులు కోడూరు మురళి, వాయిగాండ్ల సుధీర్, ఎస్సీ మోర్చా కార్యదర్శి మందా శ్రీనివాసులు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం

## బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత విజయలక్ష్మి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్ జులై 3**

భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు బుధవారం నాడు మండలంలోని కంబాలపాడు గ్రామం వద్దగల బెల్లంకొండ విద్యాసంస్థలో భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం పట్ల అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయలక్ష్మి మాట్లాడుతూ అప్పటి బ్రిటిష్ పాలన నుండి ఇప్పటివరకు కొనసాగిన న్యాయ చట్టాలు కనుమరుగైతున్నాయని, వాటి స్థానంలో కొత్త చట్టాలు రూపుదిద్దుకుంటున్నాయని ఆమె చెప్పారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన విజయలక్ష్మి భారత న్యాయవ్యవస్థలోని చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు నూతన చట్టాలు సోమవారం నుండి భారత దేశంలో అమల్లోకి వచ్చాయని ఆమె తెలిపారు నూతన చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత మొట్టమొదట ఢిల్లీ పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసు నమోదు కావడం జరిగిందని, అలాగే తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు లో గల చార్మినార్ ప్రాంతంలో మరొక కేసు నమోదు కావడం జరిగిందన్నారు అదేవిధంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలంలో గల వేములకోట గ్రామంలో ఒక హత్య కేసు నమోదయిందని విజయలక్ష్మి వివరించారు ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారత న్యాయవ్యవస్థ కొత్త రూపు దిద్దుకుంటుందని ఆమె స్పష్టం చేశారు విద్యార్థులు భారత న్యాయవ్యవస్థలోని చట్టాల గురించి సరైన అవగాహన కలిగి ఉండాలని విజయలక్ష్మి సూచించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ వాస్తవాలు మాట్లాడితే పిల్ల చేష్టలు అంటారా

## మోడీ ప్రభుత్వం పై మండిపడ్డ సైదా



**పొదిలి, పెన్ పవర్ జులై 3**

పార్లమెంటులో రాహుల్ గాంధీ వాస్తవాలు మాట్లాడితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాహుల్ మాటలు పిల్ల చేష్టలు గా చెప్పడ ఏమిటని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు బుధవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు రాహుల్ గాంధీ దెబ్బకు బుధవారం వరకు జరగవలసిన పార్లమెంటు సమావేశాలను అర్థం తంగా రద్దు చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం పలాయనం చిత్తగించిందని సైదా ఎద్దేవా చేశారు అంతేగాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీద బిజెపి నాయకులు వీధి రౌడీల్లా రాళ్లతో దాడి చేయడం ఏమిటని సైదా ప్రశ్నించారు బిజెపి నాయకుల ప్రవర్తన తీరు చూస్తుంటే మనం ప్రజాస్వామ్య పాలనలోనే ఉన్నామా అనే సందేహం కలుగుతుందని సైదా విమర్శలు గుప్పించారు వాస్తవాలు మాట్లాడితే దాడులు జరపడం దిష్టిబొమ్మలని దగ్ధం చేయడం లాంటి చర్యలకు పాల్పడతారా అని సైదా సూటిగా ప్రశ్నించారు ఉత్తర ప్రదేశ్ లోని బోలె బాబా సత్సంగ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగే 116 మంది మృత్యువాత పడడం ఎంతో బాధాకరమన్నారు ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంతాపం తెలుపుతుందన్నారు ఈ సంఘటనకు అక్కడి యోగి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని, భద్రతా చర్యల లోపం వల్లనే ఈ సంఘటన జరిగిందని సైదా తీవ్రంగా దుయ్యబట్టారు ఇటువంటి సంఘటనలు మున్ముందు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సైదా కోరారు.

# అందరి ఆకలి తీర్చే రైతుల ముఖంలో ఆనందం చూడాలి

## గిద్దలూరు వ్యవసాయ శాఖ ఏడి బాలాజీ నాయక్



**గిద్దలూరు, పెన్ పవర్ జులై 3**

గిద్దలూరు పట్టణంలోని వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉత్తమ రైతులకు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం, శాలువాతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రైతులను సత్కరించడం జరిగినది ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిద్దలూరు వ్యవసాయ శాఖ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు రైతే ఆదర్శంగా అధిక పంటలు పండించి ముందుండాలన్నారు ప్రతి రైతు ముఖంలో ఆనందం చూడడమే వ్యవసాయ శాఖ అధికారుల లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వం ఉదేశ్యం అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ పంటలు పండించడానికి అలవాటు పడాలన్నారు అధికంగా ఎరువులు,పురుగుమందులు వాడకూడదన్నారు అవకాశమున్న చోట డ్రిప్పు స్పింకులర్లు ఉపయోగించుకోవాలన్నారు అలాగే పాడి కి అనుసంధానంగా రైతులు కోళ్లను విరివిగా పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి,సాంకేతిక వ్యవసాయధికారి మహబూబ్ బాషా, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి ఆంజనేయులు జిల్లా ఎస్ సి సెల్ మట్టేమల పుల్లయ్య, కంభం మండలం నుండి వెంకట్ నరేష్ ప్రకృతి వ్యవసాయదారులు గిద్దలూరు మండలం రైతు కాకనూరు తిరుపాల్ రెడ్డి ఆర్టికల్చర్ రైతుబి పేట మండలం ఆర్టికల్చర్ రైతులు రవి పద్మ కొమరోలు మండలం తోట వెంకటేశ్వర్లు మిల్లెట్ స్ పండించే రైతులు సన్మాణంలో పాల్గొన్నారు.

# అండగా నిలిచిన ఎమ్మెల్యే కొండయ్యకి ధన్యవాదాలు తెలిపిన మహిళలు



**చీరాల, జూలై 03,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గం ఈపూ రుపాలెంగ్రామంలో, కొద్దిరోజుల క్రితం జరిగిన ఘటనలో, సదరు బాలికకుటుంబానికి, సత్వరమే న్యాయంజరిగేలా చర్యలు తీసు కుని, వారికి అన్నీ విధాలుగా అండగా ఉన్న చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య కి, చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ వీరమహిళల తరపున, హృదయపూర్వక ధన్యవాదా లు తెలియజేశారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు కొండ య్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ఏ ఆడపిల్ల గౌర వానికి అవమానం జరిగేలా, ఎవరు వ్యవహరించినా,వారు ఎంతటి వ్యక్తులైనా సత్వరమే చర్యలు తీసుకుంటామని, త ప్పు చేసిన దోషులను ఏమాత్రం ఉపేక్షించేది లేదని, బాధిత కు టుంబానికి ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ,అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. కార్యక్ర మంలో జనసేన పార్టీ వీరమ హిళలు వి.భాగ్యలక్ష్మి, వై. నాగ లక్ష్మి,కాళికా, కె.శిరీష, బి.ప్రియ, చీరాల నియోజకవర్గ చేనేత వి భాగ ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస వి భాగ ఉపాధ్యక్షులు పింజల సంతోష్ కుమార్, బూడిద వరం, జనసేన పార్టీ మైనార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ కాలేషా తదితరులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్యే ముత్తు ముల ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ సీపీ జడ్పీటిసి సభ్యురాలు చెన్ను.విజయ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 3**

అర్ధవీడు మండలం వైఎస్ఆర్ సీపీ జడ్పీటిసి సభ్యురాలు చెన్ను.విజయ బుధవారం నాడు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల.అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే తో ఘనంగా అభినందనలు తెలిపారు.

## పంట పొలాన్ని పరిశీలిస్తున్న రేపల్లె డిఎస్పి




**భట్టిప్రోలు,పెన్ పవర్ జులై 3**

మండలంలోని పెసర్లంక గ్రామంలో పంట పొలం వద్ద చోటు చేసుకున్న సంఘటనా స్థలాన్ని రేపల్లె బిఎస్పి మురళీకృష్ణ బుధవారం సందర్శించారు. పెసలంక గ్రామానికి చెందిన యన్నం సురేష్ పై అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు సురేష్ కు చెందిన పొలంలో అక్రమంగా రోడ్డు ఏర్పాటు చేస్తు న్నారు.తన పొలంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేయడానికి అడ్డగించిన సురేష్ కుటుంబం పై గత పది రోజుల క్రితం దాడి చేయగా జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసు స్పందించక పోవడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ ను సురేష్ ఆశ్రయించగా కమిషన్ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి టి మురళీకృష్ణ సంఘటన జరిగిన పొలాలను పరిశీలించారు.పూర్తిగా విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు బాధితుడు సురేష్ పేర్కొన్నారు.

## చిన్నారి ఆర్మన్‌కు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ మిత్రబృందం ఆర్థిక సహాయం అందజేత

**కందుకూరు పెన్ పవర్, జూలై 3**

చిన్నారి షేక్ ఆర్మాన్ కొద్దిరోజులుగా లివర్ ప్రాబ్లం తో విజయవాడలోని చిన్న పిల్లల రైన్బో హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. చిన్నారి తల్లిదండ్రులైన షేక్ ఆరిఫ్ షేక్ ఆఫ్రిన్లు ఆర్థిక ఇబ్బందులతో ఉండగా వైద్య సహాయానికి అయ్యే ఖర్చు నిమిత్తం, స్థానిక వ్యాపారి, మానవతావాది సురేష్ రెడ్డి వారికి పాతికవేల రూపాయలు (25,000) అందజేశారు. తదుపరి ఖర్చుల కోసం ఆయన స్ఫూర్తితో, సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ సహాయ సిబ్బంది, మిత్రబృందం మరియు యాజమాన్యం కలిసి యాభై వేల రూపాయల (50,000) నగదు అందజేసారు. ఇప్పుడు ఆర్మాన్ కోలుకొని తిరిగి రాగా, తల్లిదండ్రులు మాట్లాడుతూ దాతలు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరువబోమని జీవితాంతం వాళ్లకి రుణపడి ఉంటామని తెలిపారు. స్థానిక కందుకూరు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది, మిత్రబృందం పాల్గొన్నారు.



## నేడు ఘనంగా ఇంటూరి జన్మదిన వేడుకలు

కందుకూరు పెన్ పవర్, జూలై 3




కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని తెలిపారు. ఉదయం 9 గంటలకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసిన తర్వాత ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పట్టణంలో అనాధలు, యాచకులకు భోజనప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. కావున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రకృతి అందానికి మూలం వృక్ష సంపద

**అల్లినగరంలోని మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా వన మహోత్సవ వారోత్సవాలు**

**30 మొక్కలు నాటిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఫారెస్ట్ బీట్ అధికారి.**

**జీవకోటికి మొక్కలు ప్రాణాధారం.**

**వృక్ష సంపదతో ఊటీని తలపిస్తున్న అల్లినగరం హైస్కూల్ ప్రాంగణం.**

**ఇంటింటా మొక్కలు నాటండి - పచ్చదనాన్ని పెంపొందించండి.**

**మొక్కలు నాటేందుకు ఉత్సాహం చూపే వారికి ఉచితంగా మొక్కలు సరఫరా చేస్తాం- ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ.**





కొమరోలు పెన్ పవర్ జూలై 3

ప్రకృతి అందానికి మూలం వృక్ష సంపదని ,మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవ వారోత్సవాల్లో భాగంగా అల్లినగరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో అల్లినగరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో బుధవారం ప్రధానోపాధ్యాయులు గురు స్వామి, ఉపాధ్యాయులు ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ విద్యార్థులతో కలిసి వివిధ రకాల ముప్పై మొక్కలను నాటారు. ఆ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని ,వృక్ష సంపద వలన ప్రకృతి అందం మరింత పెరుగుతుందని అన్నారు. గతంలో పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో ఆనాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి పాఠశాల ప్రాంగణాన్ని ఊటీని తలపించే విధంగా చేస్తున్నాయని ఆయన తెలిపారు. పచ్చదనానికి మించిన అందం మరొకటి లేదని అంటూ, అందువల్ల విద్యార్థులు పాఠశాలలు, దేవాలయాలు, బస్టాండ్లు, ప్రధాన రోడ్లు కూడా వెళ్లి రచ్చబండలు తదితరు అన్ని ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిన దత్తతగా తీసుకొని పెంచాలన్నారు .కేవలం మొక్కలు నాటడంతోనే సరిపోదని వాటిని పరిరక్షిస్తూ పెంచడంలోని గొప్పతనం ఉంటుందని, నేడు మనం నాటే మొక్కలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. తాను అల్లినగరం హై స్కూల్ పూర్వ విద్యార్థిని అందువల్ల తాను చదువుకున్న పాఠశాల ఆవరణాన్ని పచ్చదనంతో నింపి ఊటీని తలపించే విధంగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ ఇళ్ల వద్ద లేదా జన సమూహం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో మొక్కలు నాటేందుకు ఉత్సాహం చూపితే వారికి తాను ఉచితంగా మొక్కలు సరఫరా చేస్తానని లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, కోటేశ్వరరావు, గురువయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్వామా అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, ఒంగోలు, జులై,3

ఉపాధి హామీ చట్టం క్రింద చేపట్టే పనులలో నాణ్యత, సత్వరం పూర్తి చేయుట ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్.ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. బుధవారం ఆమె జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.డ్వామా ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆమె ఆరా తీశారు. జిల్లాలోని కూలీలకు లభిస్తున్న రోజువారీ వేతనం, రాష్ట్ర స్థాయిలో లభిస్తున్న రోజువారీ సగటు వేతనం,జిల్లాలో కల్పిస్తున్న పని దినాల సంఖ్య, రాష్ట్ర స్థాయిలో సగటు పని దినాల సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ విషయాలలో రాష్ట్ర సగటు కంటే, జిల్లా సగటు మెరుగ్గా ఉండేలా పనిచేయాలని స్పష్టం చేశారు.కేవలం పూడికతీత పనులకే పరిమితం కాకుండా స్థానిక అవసరాలను గుర్తించి ఉపాధి పనులు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే చేపట్టిన వ్యవసాయ అనుబంధ పనులను పూర్తి చేసేందుకు గడువును నిర్దేశించుకోవాల్సి ఉన్నదన్నారు.అనుమతి లభించినా ఇప్పటికీ ప్రారంభించని పనులను సత్వరమే ప్రారంభించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అనుమతిస్తూ తీర్మానాలు చేసిన వనుల ప్రతిపాదనలను తుది ఆమోదం కోసం తనకు పంపాలని ఆదేశించారు.ఉపాధి కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డ్వామా పి.డి. అర్జునరావు, అదనపు పి.డి. (వాటర్ షెడ్) వందర్ మెన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి. రమణ, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజయ్ కుమార్, డ్వామా ఏ.పి.డి.లు, ఏ.పి.ఓ.లు, ఈ.సి.లు, వాటర్ షెడ్ పి.ఓ.లు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమలలో పాల్గొన్న శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్..







స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,3

ఒంగోలులోని స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమంలో బుధవారం నాడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు.ఒంగోలు నగరంలోని మిని స్టేడియం వద్ద మెకానిక్స్ డే సందర్భంగా టు వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు టూ వీలర్స్ అసోసియేషన్ భారీ ఎత్తున బైక్ ర్యాలీలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ లో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్ని నాయకులకు మరియు కార్యకర్తలను ఉద్దేశించి దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి కి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.సాయంత్రం ఒంగోలు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ తమీమ్ అన్సారీయా ను మర్యాదకపూర్వకంగా కలిసి ఒంగోలు అభివృద్ధిపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమలలో బీజేపీ నాయకులు శివారెడ్డి, జనసేన నాయకులు బ్రహ్మయ్య, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కోటారి నాగేశ్వరావు, బండారు మదన్, షేక్ కపిల్ బాషా,ధర్మ,తదితరులుపాల్గొన్నారు.బుధవారం నాడు జరిగిన వివిధ కార్యక్రమాలలో భారీ ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, దామచర్ల వెంట ఉన్నారు.

# ఘనంగా ఏఐఐఈఏ వారోత్సవాలు






కందుకూరు పెన్ పవర్, జూలై 3

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 74వ వారోత్సవాల సందర్భంగా కందుకూరు జీవిత బీమా కార్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జెండా వందనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఉద్యోగస్తులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మంగళవారం ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్, హోమియో, యునాని ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మంది వైద్య సేవలు పొందారు. వారందరికీ వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. వైద్యులు డాక్టర్ ఆర్ టి ఎస్ లక్ష్మి కుమారి, కె.వి పద్మజాకుమారి, పి రత్నావళి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం వివిధ పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సీనియర్ బ్రాంచి మేనేజర్ ఐ.వి.ఏ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలందరికీ జీవిత బీమా కల్పించడమే లక్ష్యంగా ఎల్ఐసి పనిచేస్తుందని చెప్పారు. అదేవిధంగా ప్రజలు చేసిన పొదుపు ప్రజా సేవ కొరకే ఉపయోగించడం జరుగుతుందని వివరించారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎల్ఐసి పాత్ర ఎంతో ఉందన్నారు. ఎల్ఐసి పట్ల అందరూ అవగాహనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్ ,కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి , సభ్యులు డివి రమణ, లక్ష్మీనారాయణ, ఈశ్వర్ ,సిబ్బంది, క్లాస్ 1 అధికారులు, డెవలప్ మెంట్ అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

### రెండో రోజుకు చేరిన

# పారిశుద్ధ కార్మికుల నిరసన దీక్షలు

**దీక్ష విరమణకు సర్పంచ్ చేసిన ప్రయత్నం విఫలం**

**తమకు వేతన బకాయిలు చెల్లించేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం.**

**అధికారులు చర్యలు తీసుకొని తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి.**

**స్వచ్ఛభారత్ కార్మికులు, కొమరోలు పంచాయితీ పారిశుద్ధ కార్మికులు.**




కొమరోలు పెన్ పవర్ జూలై 3

తమకు అందవలసిన దాదాపు 30 నెలల వేతన బకాయిలు అందించేంతవరకు తమ నిరసన దీక్ష కొనసాగుతుందని కొమరోలు మండలంలోని స్వచ్ఛభారత్ కార్మికులు, కొమరోలు పంచాయతీలోని పారిశుద్ధ కార్మికులు తేల్చి చెప్పారు. తాము నిత్యం పారిశుద్ధ పనులను చేస్తున్నప్పటికీ తమకు గత 30 నెలలుగా వేతనాలు నిలిచిపోయాయని, దీనితో తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నాయని పేర్కొంటూ పారిశుద్ధ కార్మికులు ఈనెల రెండవ తేదీ నుంచి కొమరోలులోని గ్రామ సచివాలయాల ప్రధాన గేటు వద్ద కూర్చొని నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం సాయంత్రం వరకు కార్మికులతో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు ఎలాంటి చర్చలు జరుపకపోవడంతో పారిశుధ్య కార్మికులు బుధవారం కూడా నిరసన కార్యక్రమాలను కొనసాగించారు. కొమరోలు పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు తోడుగా మండలంలోని అన్ని పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు కూడా దీక్షలో పాల్గొన్నారు. అయితే కొమరోలు సర్పంచ్ దండు శశికళ దీక్ష శిబిరం వద్దకు వచ్చి పారిశుధ్య కార్మికులతో సంప్రదింపులు జరిపారు .పారిశుద్ధ కార్మికులకు చెల్లించవలసిన వేతనాల కొరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయవలసి ఉన్నదని అంతేకాక నిధుల మంజూరుకు ఉత్తర్వులు ఇవ్వవలసి ఉన్నదని ఆమె వివరించారు. నిధులు మంజూరు కాగానే వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వారికి వివరించారు. అందువల్ల దీక్షలు విరమించి విధుల్లో చేరి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతేకాక పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తాను వారితో కలిసి ఒంగోలు వెళ్లి జిల్లా కలెక్టర్కు విన్నవించేందుకు సిద్ధంగా ఉన్నానని కూడా సర్పంచ్ దండు శశికళ పారిశుద్ధ కార్మికులకు వివరించారు .అయితే 15వఆర్థిక సంఘం నిధులు లో 20 శాతం వరకు తమ వేతనాలకు వినియోగించవచ్చని ,మరి నిధులు ఏమయ్యాయని పారిశుద్ధ కార్మికులు ప్రశ్నించారు. తమతో పారిశుద్ధ పనులే కాకుండా అదనపు పనులు కూడా చేయించారని వాటిని కూడా తాము ఓపికగా చేశామని ,అయితే తమకు గత రెండున్నర సంవత్సరాలుగా జీతాలు నిలిపివేయటంలో గల ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు .తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక విధంగానూ ప్రజా ప్రతినిధులు మరో విధంగాను చెబుతూ తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అందవలసిన వేతన బకాయిలు మొత్తం చెల్లించేంతవరకు తమ నిరసన కార్యక్రమాలు ఇలాగే కొనసాగిస్తామని వారు తేల్చి చెప్పారు. దీనితో సర్పంచ్ దండు సస్యతల దీక్షా శిబిరం నుంచి వెళ్ళిపోయారు. పారిశుద్ధ కార్మికుల నిరసన దీక్షకు సిపిఎం నేతలు కూరాకు అంజమ్మ ,రామయ్య తదితరులు తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించి, సర్పంచుతో వాగ్వివాదం చేశారు. గత నాలుగు రోజులుగా వీధులలో చెత్త సేకరణ నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు.

## దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్న చెట్ల తొలగింపు.

**రోడ్డుకి ఇరువైపులా దట్టంగా పెరిగిన చిల్ల చెట్లు.**

**తరచూ ప్రమాదాలు జరుగుతూ ఆందోళన గురవుతున్న వాహనదారులు , ప్రయాణికులు.**

**ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్.**

**హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన వాహనదారులు, ప్రయాణికులు.**




కొమరోలు పెన్ పవర్ జూలై 3

రోడ్డు ఇరువైపులా పెరిగిన చిల్ల చెట్ల కారణంగా ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను ప్రమాదాలను గుర్తించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు, ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు తీసుకున్నారు. కొమరోలు నుంచి రాజుపాలెం మీదుగా గిద్దలూరు కు వెళ్లే రోడ్డులో ముక్తాపురం గ్రామం వద్ద నుంచి బసువు పల్లి స్టేజ్ వరకు , ఎడమ కళ్లు ముక్తాపురం గ్రామాల మధ్య రోడ్డు ఇరువైపులా చిల్ల చెట్లు దట్టంగా పెరిగాయి . ఇటీవల కురుస్తున్న చిరుజల్లులకు చిల్ల చెట్ల కొమ్మలు ఏపుగా పెరిగి రోడ్డు అంచులు దాటి రోడ్డుపైకి చేరాయి. దీనితో రోడ్డు చిల్ల చెట్ల పొదలతో దాదాపుగా మూసుకుపోయింది .ఆ కారణంగా రోడ్డు మలుపులు వాహనదారులకు స్పష్టంగా కనిపించకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. సమాచారం అందుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు సహచర మిత్రులతో కలిసి జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్లచెట్ల పొదలను తొలగించే కార్యక్రమం బుధవారం చేపట్టారు. చిల్ల చెట్ల పొదలు తొలగింపుతో రోడ్డు విశాలంగా మారింది. తమ ఇబ్బందులను ,ప్రమాదాలను గుర్తించి చిల్ల చెట్లను తొలగింప చేయడం పట్ల దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ కు వాహనదారులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు కారుమంచి చిన్న పీరయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ



కందుకూరు పెన్ పవర్, జూలై 3

కందుకూరు కోవూరు రోడ్డు నందు ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్ఐసి ఏజెంట్, శ్వేత ఫోటో స్టూడియో యజమాని గోనుగుంట వేణు, శ్రీ లక్ష్మీ ల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల మధ్య పెళ్లిరోజు జరుపుకోవడం ఓ అదృష్టం అని అన్నారు. పుట్టినరోజులు పెళ్లి రోజుల సందర్భంగా ఇలాంటి దివ్యాంగులకు సేవ చేయటం ఎంతో పుణ్యమని అన్నారు. దివ్యాంగుల సేవ దైవ సేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, గోనుగుంట చంద్ర, మున్నలూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బెరిల్ హరికేన్ భయంకర దృశ్యాల్ని.. భార్య అనుష్కకు వీడియో కాల్‌లో చూపించిన కోహ్లీ!

**బార్బడోస్‌లో చిక్కుకుపోయిన టీమిండియా**

**తాను బస చేసిన రిసార్ట్ బాల్కనీలో నిలబడి భార్యకు కోహ్లీ వీడియో కాల్**

**విరాట్ వీడియోలో బెరిల్ తుపాను ప్రమాదకర దృశ్యాలు**



టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై గెలిచి టీమిండియా 13 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని ముద్దాడింది. అయితే, మ్యాచ్ ముగిసి నాలుగైదు రోజులు అవుతున్నా ఇప్పటికీ భారత జట్టు బార్బడోస్‌లో చిక్కుకుపోయింది. దీనికి కారణం బెరిల్ హరికేన్. దీంతో ఆదివారం నుంచి భారత జట్టు మొత్తం బార్బడోస్ హోటల్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీకి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో విరాట్ తన భార్య అనుష్క శర్మకు వీడియో కాల్‌లో తుపాను తాలూకు భయంకరమైన దృశ్యాలను చూపించడం కనిపిస్తోంది. వీడియోలోని దృశ్యాల ఆధారంగా.. సముద్రానికి ఎదురుగా ఉన్న రిసార్ట్‌లో బస చేసిన విరాట్ కోహ్లీ దాని బాల్కనీలో నిలబడి, వీడియో కాల్‌లో తన భార్య అనుష్క శర్మకు బలమైన అలలు, గాలులను చూపించడం వీడియోలో ఉంది. ఒకవైపు నుంచి తుపాన్ దృశ్యాన్ని చూపించిన తర్వాత బాల్కనీకి మరో వైపు వెళ్లడం కూడా వీడియోలో కనిపిస్తోంది. బెరిల్ తుపాను ప్రమాదకర దృశ్యాన్ని మనం ఈ వీడియోలో చూడవచ్చు. ఇక వీడియో తీసిన సమయంలో విరాట్ వైట్ ట్రాక్ ప్యాంట్, బ్రౌన్ టీ-షర్టు, తలపై టోపీ ధరించడం కనిపించింది. ఇక జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి టీమిండియా ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆదివారం

రిజర్వ్ డే కావడంతో భారత జట్టు తర్వాతి రోజు రాత్రి తిరిగి స్వదేశానికి పయనం కావాల్సి ఉంది. అయితే ఈలోగా తుపాను కారణంగా మొత్తం ప్లాన్ రివర్స్ అయింది. దాంతో జట్టు అక్కడే ఇరుక్కుపోయింది. మొత్తం టీమ్‌తో పాటు సహాయక సిబ్బంది, బీసీసీఐ అధికారులు కూడా ఒకే హోటల్‌లో బస చేస్తున్నారు. కాగా, తాజా సమాచారం ప్రకారం టీమిండియా రేపు (గురువారం) స్వదేశానికి వచ్చే అవకాశం ఉంది.

# ఎట్టకేలకు స్వదేశానికి పయనమైన టీమిండియా!

**బెరిల్ హరికేన్ కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియా**

**ఎయిరిండియా ప్రత్యేక ఛార్టర్ ఫ్లైట్‌లో బార్బడోస్ నుంచి బయల్దేరిన రోహిత్ సేన**

**క్రికెటర్లు, సిబ్బంది కోసం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసిన బీసీసీఐ**



టీ20 ప్రపంచకప్ ముగిసినప్పటికీ బెరిల్ హరికేన్ కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియా ఎట్టకేలకు తిరిగి స్వదేశానికి పయనమైంది. అక్కడున్న అడ్డంకులన్నీ తొలిగాక, బీసీసీఐ ఏర్పాటు చేసిన ఎయిర్ ఇండియాకు చెందిన ప్రత్యేక ఛార్టర్ ఫ్లైట్‌లో బార్బడోస్ నుంచి రోహిత్ సేన ఢిల్లీకి బయలుదేరింది. వీరితో పాటు భారత్ కు చెందిన మీడియా ప్రతినిధులు కూడా ఉన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, కోచ్‌లు, మీడియా సిబ్బంది కోసం ఈ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా బుధవారం సాయంత్రం బార్బడోస్ నుండి ప్రత్యేక చార్టర్డ్ ఫ్లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక బీసీసీఐ కార్యదర్శి జై షా మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అటు ఏఎన్ఐ టీమిండియా ఆటగాళ్లు, సిబ్బంది బార్బడోస్‌లో విమానం ఎక్కుతున్న వీడియోను షేర్ చేసింది. "భారత క్రికెట్ జట్టు బార్బడోస్ నుండి బయలుదేరింది. ఈ బృందం జులై 4న తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకుంటుంది" అని తన 'ఎక్స్'(ట్విట్టర్) పోస్టులో రాసుకొచ్చింది.

# ఆ రాత్రంతా కన్నీరు పెట్టుకున్నా: గౌతం గంభీర్

**1992 వరల్డ్ కప్ సమయంలో తనకు 11 ఏళ్లని చెప్పిన గంభీర్**

**ఆ మ్యాచ్‌లో భారత్ ఒక పరుగు తేడాతో ఓడటంతో కన్నీరుమున్నీరయ్యానని వెల్లడి**

**అంతటి భావోద్వేగం మరెప్పుడూ కలగలేదని వ్యాఖ్య**

**భారత్‌కు ప్రపంచకప్ అందించాలని అప్పుడే నిర్ణయించుకున్నాన్న గంభీర్**



భారతీయులకు క్రికెట్ ఓ మతం.. తీవ్రమైన భావోద్వేగం! భారత్ గెలిస్తే వచ్చే ఆనందం, ఒడితే కలిగే వ్యధ మాటలకు వర్ణనాతీతం. ఇక టీమిండియా స్ఫూర్తిగా అనేక మంది యువత క్రికెట్‌లో కాలుపెట్టారు. అయితే, ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్ పదవికి పోటీ పడుతున్న మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ చిన్నతనంలో తనకు ఎదురైన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నాడు. 1992లో ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా తాను తీవ్ర భావోద్వేగానికి లోనైనట్టు చెప్పుకొచ్చాడు. నాటి మ్యాచ్‌లో భారత్ ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. "అప్పటికి నాకు 11 ఏళ్లు. మ్యాచ్ చూసి ఆ రాత్రంతా నేను కన్నీరుమున్నీరయ్యాను. ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని, భారత్‌కు ప్రపంచకప్ అందించాలని నిర్ణయించుకున్నాను. 1992లో నేను చేసిన ప్రతిన 2011లో నెరవేరింది. ఆ తరువాత కూడా అనేక సార్లు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాను కానీ కన్నీరుపెట్టుకోలేదు. నాటి మ్యాచ్‌లో వెంకటపతి రాజు రన్ అవుట్ అవడంతో భారత్ ఒకే ఒక పరుగు తేడాతో ఓడిపోయింది" అని చెప్పుకొచ్చాడు. బ్రిస్బేన్‌లో జరిగిన నాటి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. వానతో ఆటకు ఆటంకం ఏర్పడడంతో భారత్‌కు 235 పరుగుల సవరించిన టార్గెట్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో చివరి వరకూ పోరాడిన భారత్ ఒక్క పరుగు తేడాతో కప్పు చేజార్చుకుంది.

ఇక 2007లో ఐసీసీ టీ20 ఫైనల్స్‌లో అద్భుతంగా పరుగులు రాబట్టిప గంభీర్.. టీమిండియా 2011 ప్రపంచకప్ టైటిల్ గెలుపులో ధోనీతో కలిసి కీలకపాత్ర పోషించాడు.

## కేన్స్ అరంగేట్రంపై కియారా అద్వానీ బిగ్ స్టైల్ స్టేట్‌మెంట్!



# తమన్నా-రాశి.. గ్లామర్ యుద్ధం



ఆరణ్మయి.. తమిళంలో ఫ్రాంఛైజీగా మారిన హార్రర్ కామెడీ మూవీ. తెలుగులో ఎప్పుడో అరగదీసి పక్కన పడేసిన ఈ జానర్‌ను తమిళ దర్శకులు మాత్రం ఇంకా వదిలిపెట్టట్లేదు. ముఖ్యంగా సీనియర్ దర్శకుడు సుందర్.సి అయితే చాలా ఏళ్లుగా ఈ ఫ్రాంఛైజీని నమ్ముకునే కెరీర్‌ను సాగదీస్తున్నాడు. 'ఆరణ్మయి' హిట్టయినా.. ఆ తర్వాత వచ్చిన సినిమాలేవీ కూడా గొప్ప ఫలితాలేమీ అందుకోలేదు. కానీ సుందర్ మాత్రం అవే కథలను ఇటు అటు తిప్పి సినిమాలు తీస్తూనే ఉన్నాడు.

'ఆరణ్మయి' ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు సినిమాలు రాగా.. నాలుగో సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ వేసవిలోనే రిలీజ్ పెట్టుకున్నారు. ఈ సినిమాల్లో హార్రర్, కామెడీతో పాటు గ్లామర్ డోస్ కూడా బాగానే ఉంటోంది. ఈ సినిమాలు సేల్ కావడానికి కూడా అదే కారణం.

'ఆరణ్మయి-3'లో రాశి ఖన్నాను చాలా గ్లామరస్‌గా చూపించి యూత్‌ను మెప్పించాడు సుందర్. 'ఆరణ్మయి-4'లోనూ రాశి పాత్రను కొనసాగిస్తున్నాడు. ఆమెకు తోడు మిల్కీ బ్యూటీ తమన్నాను కూడా రంగంలోకి దించాడు సుందర్. వీళ్లిద్దరి గ్లామర్ లుక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకరిని మించి ఒకరు సెక్సీగా కనిపిస్తున్న ఒక పోస్టర్ యూత్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. రాశి, తమన్నా ఇద్దరి కెరీర్లూ ఇప్పుడు డల్లుగా నడుస్తున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే వారి రేంజ్ పడిపోయింది. మిడ్ రేంజ్ సినిమాలక పరిమితం అవుతున్నారు. అయినా ఇప్పుడున్న రేంజ్ ఇంకా తగ్గకుంటే చాలన్నట్లు ఉంది పరిస్థితి. అందుకే 'ఆరణ్మయి-4' లాంటి సినిమాలు క్లిక్ అవడం కీలకం. సినిమాలో ఇద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడి గ్లామర్ విందు చేసినట్లు కనిపిస్తోంది. మరి ఈ సినిమాకు వారి గ్లామర్ ఏమేర ప్లస్ అవుతుందో చూడాలి.



## పూనమ్ బజ్వా యొక్క సండేజ్ క్లిక్‌లు: సరళమైన ప్పటికీ అద్భుతమైనవి!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com